జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 12 జూలై 2025 పేజీలు : 13



## ఇక్కత్ వస్త్ర రంగాన్ని మరింత విస్తృతం చేయాలి

**- టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేష్**



**భూదాన్ పోచంపల్లి, జులై 11 (ప్రజాజ్యోతి)**

వివర్ సర్వీస్ సెంటర్ ద్వారా ఇక్కత్ వస్త్ర రంగాని మరింత విస్తృతం చేసి చేనేత కార్మికుల జీవన భృతి పెంచాలని టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేష్ కోరారు. హైదరాబాదులోని వీవర్ సర్వీస్ సెంటర్ కు కేంద్ర చేనేత జోళి మంత్రిత్వ శాఖ 2024 -2025 సంవత్సరానికి గాను స్కీమెటిక్ ఇంటర్ వెన్షన్, ప్రోడక్ట్ అండ్ డిజైన్ డెవలప్మెంట్ జాతీయ అవార్డు ఎంపికైన నేపథ్యంలో శుక్రవారం రోజున నేషనల్ మెరిట్ సర్టిఫికేట్ హోల్డర్, టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేష్ సంస్థ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వివర్ సర్వీస్ సెంటర్ రీజనల్ హెడ్ అరుణ్ కుమార్ ను కలిసి శాలువాతో సత్కరించి బొకేలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వివర్ సర్వీస్ సెంటర్ ద్వారా కేంద్ర పథకాలను ప్రతి ఒక్క చేనేత కార్మికుడు అందించి లబ్ధి చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

## తుంగతుర్తిని కనీవిని ఎరుగని రీతిలో

# అభివృద్ధి చేస్తా

- 95 లక్షల కుటుంబాలకు సీఎం చేతులమీదుగా రేషన్ కార్డుల పంపిణీ
- సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం.. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రణాళిక
- జనం, బలం, అభివృద్ధి ఎమ్మెల్యే సామెల్ లక్ష్యం.. స్వతంత్ర భారత దేశ చరిత్రలో సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది
- తిరుమలగిరి సభ చరిత్రలో నిలిచి పోవాలి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు
- రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



నేను పుట్టి పెరిగిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని కనీ విని ఎరగని రీతిలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 14 న తిరుమలగిరి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ సభ ఏర్పాట్లను శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖ మంత్రి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు.

## వచ్చే జనవరి నాటికే

# యాదాద్రి ప్లాంట్ పూర్తి

- 5యూనిట్ల నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి
- టౌన్ షిప్ ,అంతర్గత రోడ్లను వేగవంతంగా పూర్తి చేయాలి
- ఇందనశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్




**మిర్యాలగూడ, జులై 11,(ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దామరచర్ల మండలంవీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులను వచ్చే జనవరి నాటికి పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం అయన రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ ఎస్.హరీష్ తో కలిసి వై టి పి ఎస్ ను సందర్శించారు. ప్లాంట్ లోని విద్యుత్తు ఉత్పత్తి యూనిట్ల ను,పవర్ స్టేషన్ కు బొగ్గు సరఫరా చేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు స్విచ్ యార్డ్ లను- మిగతా2లో

## సాగర్ ఎడమ కాలువ పరిధిలోని

# మేజర్లకు నీటి విడుదల

జూలై నెలలో మేజర్లకు నీటి విడుదల ఇదే మొదటిసారి

3



# మా భూమి మాకిప్పించండి సార్!

- రక్త సంబంధాలు....మరిచి రాబందులుగా మారి.....
- తండ్రి సంపాదించిన ఆస్తిని కాపాడుకోవడానికి కన్నీటి పోరాటం ....
- ఓ ఆడ కూతుళ్ళ ఆవేదన.....
- ఆడ పిల్లల పై దాడి జరిగినది ఫిర్యాదు చేస్తే పట్టించుకోని పోలీసు వ్యవస్థ

3

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల

# తీర్మానంపై హర్షం వ్యక్తం

- బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం
- కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా ఉంటారు
- 42 శాతం రిజర్వేషన్ తీర్మానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, మంత్రి ఎమ్మెల్యే ఫ్లెక్సీ కి పాలాభిషేకం

2



# టాప్,10 నూతన బేకరిని ప్రారంభించిన రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎండీ హనీఫ్





**భువనగిరి,జులై 11 (ప్రజాజ్యోతి)**

భువనగిరి,పట్టణం లోని ముస్తఫా, చికెన్ సెంటర్ పక్కన ప్రొప్రైటర్ ఎండీ ఇబ్రహీం కు చెందిన నూతన టాప్ 10బేకరీ ని,ప్రారంభించిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షులు ఎండీ హనీఫ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భువనగిరి పట్టణం లో ఇంత పెద్ద ఎత్తున,బేకరీ ని నెలకొల్పడం,ఇదే మొదటి సారి అని ఇటువంటి, పెద్ద బేకరీ భువనగిరి లో ఎక్కడ లేదని అన్నారు.అదే విధంగా ప్రతి ఒక్కరు వ్యాపార రంగం లో రానించాలని, ధనార్జనే ద్యేయం గా కాకుండ కస్టమర్లకు మంచి రుచికరమైన బేకరీ ఐటమ్స్ అందించాలని అన్నారు.అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు నూతనంగా ప్రారంభించిన బేకరీ ను సందర్శించి ఆదరించాలని కోరారు.అలాగే బేకరీ ప్రోప్రైటర్ ఎండి ఇబ్రహీం మాట్లాడుతూ,మేము భువనగిరి లో మొదటిసారిగా బేకరీ ప్రారంభం చేయడం జరిగిందని మాకు అన్ని చోట్ల టాప్ 10బేకరీ బ్రాంచెస్ ఉన్నాయని తెలిపారు. మంచి బేకరీ,ఐటమ్స్ కు హైదరాబాద్ వెళ్లకుండా,భువనగిరి ప్రజలకు ఇక్కడే అందుబాటులో ఉండాలని ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు.మా బేకరీ లో స్పెషల్ పైన్ ఆపిల్ స్ట్రాబెరీ,చాకొలేట్ ఇలా అన్ని రకాల కేకులు పేస్ట్రీ లు మరియు, గృహ అవసర సరుకులు దొరుకు తాయని అన్నారు.ప్రతి ఐటమ్ మంచి క్వాలిటీ తొ,శుద్ధమైన పదార్ధాలతో తయారు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు వచ్చి తమ బేకరీ లో దొరికే ఐటమ్స్ ను తిని ఆస్వాదించాలని మి అందరి మన్ననలు ఉండాలని కోరారు.బేకరీ ప్రారంభోత్సవం లో,మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,యాదాద్రి జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ హనీఫ్ మెమన్,బి ఆర్ ఎస్ జిల్లా మైనారిటీ నాయకులు శేక్ మజహర్ బబ్లు,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎండీ ఇస్తియాక్ అహ్మద్,రోటరీ క్లబ్ సభ్యులు గుమ్మల మల్లేశం బేకరీ నిర్వాహకులు ఎండీ రాశేద్ అలీ,ఎండీ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే జనవరి నాటికే యాదాద్రి ప్లాంట్ పూర్తి





-మొదటిపేజీ తరువాయి

పరిశీలిం చారు.ఈ సందర్భంగా వనమ హెూత్సవం కింద పవర్ ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వై టి పి ఎస్ సమా వేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు,బిహెచ్ఇఎల్ ,జెన్కో అధికారులతో సమీక్షసమా వేశం నిర్వహించారు.సిఇరమేష్ బాబు వైటిపిఎస్ ప్రస్తుత పరిస్థి తిపై పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీఎండీలకు వివరిస్తూ 2015 జూన్ లో తలపెట్టిన ఈ ప్రాజెక్టు పనులు అక్టోబర్ 2017 లో ప్రారంభంఅయ్యాయన్నారు. సవరించిన అంచనాల ప్రకారం 36,131.99 కోట్ల రూపాయల అంచనా వ్యయంతోచేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ యూనిట్లలో ప్రస్తుత పరిస్థితిని ఆయన తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జనవరి నుండి విద్యుత్ కు ఏర్పడే డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అనుకు న్న సమయానికంటే ఒక నెల ముందుగానే 5 యూనిట్ల పనులు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నా రు.రబీ సీజన్ తో పాటు, వేసవి ప్రారంభమవుతున్న దృష్ట్యా వై టి పి ఎస్ అధికారులు, అలాగే బీహెచ్ఈఎల్ ఇంజనీరింగ్ అధికారులు వీటన్నింటిని పరిగణనలో తీసుకొని పనులు వేగవంతంగా చేసి అనుకున్న సమయానికంటే ముందే విద్యుత్ ఉత్పత్తి సాధించాలని కోరారు. ప్రత్యేకించిపర్యావరణ పరిరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని , టౌన్షిప్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకో వాలని,సివిల్ పనులపై ప్రత్యేక దృష్టిని నిలపాలని ,ప్రాజెక్టు పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలన్నారు.తక్కువ ధరకు బొగ్గును తీసుకునే విధంగా అధికారులు మార్గాలుఅన్వేషిం చాలన్నారు. థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలో ఎక్కువ మొక్క లు నాటాల్సిన అవసరం ఉంద న్నారు. జెన్కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్ మాట్లాడుతూ వై టి పి ఎస్ కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలని ,ఆర్ అండ్ బి శాఖ ద్వారానిర్మిస్తున్న రహదారి కి భూసేకరణను సాధ్యమైనంతత్వరగాపూర్తిచేయాలని, ప్రాజెక్ట్ ఆవరణలో ఉన్న స్క్రాప్ ను తొలగించాల న్నారు, నిర్మాణ సంస్థ బిహెచ్ ఇఎల్ అదనపు సిబ్బందిని నియమించి అయినా 5 యూనిట్లను నిర్దేశించిన సమ యం కంటే ముందే పూర్తి చేసేం దుకు చర్యలు తీసుకోవాల న్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రైల్వే పనులు చేపట్టాలని, 2047 విజన్ ను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నా య బొగ్గు మెకానిజాన్ని రూపొందించాలనిసూచించారు. బీహెచ్ఈఎల్ పవర్ డైరెక్టర్ తీజేందర్ గుప్త మాట్లాడుతూ ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, వైటీపీఎస్ కోల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్ ,థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ శ్రీనివాసరావు,బీ హెచ్ఈఎల్ సిఇ సురేష్,ఈడి వినోద్ జాకబ్,తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు .

## మాజీ మంత్రి దామన్నను పరామర్శించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**తుంగతుర్తి, జులై 11, (ప్రజా జ్యోతి):**

తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా వెళ్లి ఆయన యోగక్షేమాలను తెలుసుకొని పరామర్శించారు. ఇటీవల మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించడానికి తిరుమలగిరికి హెలికాప్టర్ లో వచ్చి అక్కడినుండి తుంగతుర్తికి వచ్చి దామోదర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకుని మాట్లాడారు. ఆయన వెంట జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ , రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న,సర్వోత్తమ రెడ్డి, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వేణా రెడ్డి తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానంపై హర్షం వ్యక్తం

**కోదాడ టౌన్,జూలై 11( ప్రజా జ్యోతి):**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ సభలో, జోడో యాత్రలో తమ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలోపేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహదపడుతుం దన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషాబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు రామినేని శ్రీనివాసరావు చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య,బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్,చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, మైలారి శెట్టి సైదయ్య, అమర గాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను కాతర చేయని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బుక్స్ యూనిఫామ్ లపై అధిక రేట్లును అరికట్టాలి
తెలంగాణ స్టూడెంట్ యూనియన్



**కోదాడ టౌన్, జూలై 11( ప్రజా జ్యోతి ):**
కోదాడ,ప్రభుత్వం నిబంధనలను లెక్కచేయకుండా బుక్స్ యూనిఫామ్ పై ప్రైవేటు యాజమాన్యం అధికంగా డబ్బులు దండుకుంటుందని దానిని అరికట్టాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే మురళి కృష్ణ స్థానిక ఎంఈఓ సలీం షరీఫ్ కి వినతి పత్రం శనివారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టం వచ్చిన రీతిగా చదువు పేరుతో పిల్లలు తల్లిదండ్రులను పిండి విప్పి చేస్తున్నారని అలాంటి పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కి వినతిపత్రం అందించడం జరిగిందని అన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా నూకల గోపాలస్వామి ఎన్నిక



**కోదాడ టౌన్,జూలై 11 (ప్రజా జ్యోతి):**
కోదాడ తెలంగాణ రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లాలో పార్టీని విస్తృత స్థాయిలో బలోపేతం చేసే క్రమంలో నియోజకవర్గ కమిటీలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా నూకల గోపాలస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బుడిగం మల్లేష్ యాదవ్ తెలిపారు. అనంతరం నూతన ఇంచార్జ్ నూకల గోపాలస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కమిటీల వారికి అలాగే బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# మా భూమి మాకిప్పించండి సార్!

**మోతె జూలై 11 ( ప్రజా జ్యోతి ):**
రక్త సంబంధాలు మరిచి రాబందుల మారి అండగా ఉండాల్సిన మేనత్త అన్న కూతుర్ల పై కుట్ర చేసి అన్న భూమి ని అక్రమ దారిలో పట్టా చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని అప్పన్నగూడెం గ్రామ పంచాయతీ లో వెలుగులోకి వచ్చింది. భూమి వారసత్వ హక్కుల కోసం పోరాడుతున్న కుటుంబంపై అమానుషంగా దాడి చేశారు. సర్వే నెంబర్లు 589/ఇ, 589/ఈ, 590/ఆ,లకు సంబంధించిన భూమి తమ తండ్రిదని మా తండ్రి భూమి మాకు ఇవ్వమని అడగగా , వారసురాళ్లపై వారి మేనత్త బంధువులతో కలిసి బంధుత్వాన్ని మరిచి తీవ్రంగా దాడికి పాల్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి అసలైన వారసులు తామేననిఏనుగు సురేందర్ రెడ్డి కుమార్తెలు. తమ నాన్న చనిపోయిన తర్వాత ఆయన సంపాదించిన భూమి అక్రమంగా పట్టా వేసుకుని, తమపై భౌతికంగా దాడి చేయడం దారుణమని పేర్కొన్నారు. వారు ఆయుధాలతో దాడికి దిగారు. మా తలలకు, చేతులకు గాయాలయ్యాయి. ప్రాణాలకు ముప్పుగా మారినప్పటికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం, గత 13 ఏండ్లుగా జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఆర్ఐ తదితర అధికారులను కలిసినా ఎలాంటి స్పందన



రాలేదని వాపోతున్నారు. “మా నాన్న భూమిని తమ రాజకీయ, ఆర్థిక ప్రభావంతో ఆక్రమించుకునేందుకు మా మేనత్త కుట్ర పన్నుతున్నారు. అధికారులు మౌనంగా ఉండటం వల్లనే ఆమె మరింత రెచ్చిపోతుంది. ఇలాంటి దాడులు సైతం చేసేందుకు వెనుకాడడం లేదని వారు ఆరోపించారు. స్థానికులు, గ్రామ పెద్దలు ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, సర్వే నెంబర్ల ఆధారంగా భూమి హక్కును వారికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు తమకు న్యాయం చేయాలని సురేందర్ రెడ్డి కూతుర్లు కోరుతున్నారు.

# సాగర్ ఎడమ కాలువ పరిధిలోని మేజర్లకు నీటి విడుదల

## జూలై నెలలో మేజర్లకు నీటి విడుదల ఇదే మొదటిసారి






**నిడమనూరు, జూలై 11(ప్రజాజ్యోతి)**
సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మేజర్లకు శుక్రవారం నుంచి నీటిని విడుదల చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి డివిజన్ స్థాయి అధికారులకు ఆదేశాలు అందాయి. జులై రెండో వారంలోనే నీరు విడుదల చేయడం కొన్ని ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. ఎగువ జలాశయాలు నిండు కుండల్లా ఉండటంతో పాటు ఇంకా వరద కొనసాగుతుండటంతో సాగర్ డ్యాం సైతం కొద్దిరోజుల్లోనే నిండే అవకాశం కనిపిస్తోంది. దీంతో ముందస్తుగా సాగుకు నీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. గత ఏడాది అక్టోబరులో వరదలు ఎక్కువ రావడంతో గేట్లు ఎత్తి నీటిని సముద్రంలోకి వదిలారు. ఈసారి నీటిని వృథా చేయకుండా రైతులు వినియోగించుకునేలా ప్రణాళికతో ముందుగానే విడుదల చేస్తున్నారు. ఇప్పటికే వారం రోజులుగా తాగునీటి అవసరాలకు సాగర్ ఎడమ కాల్వ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరుకు మూడువేల క్యూసెక్కుల నీరు వెళుతుంది. అదే నీటిని ఇప్పుడు మేజర్లకు కూడా శుక్రవారం ఉదయం నుంచి విడుదల చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు తాజా నిర్ణయంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆయకట్టు 2,91,795 ఎకరాలకు 51 మేజర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. 47 ఎత్తిపోతల పథకాల ద్వారా 81,919 ఎకరాలకు నీరందుతుంది. ప్రస్తుతం మేజర్ల కింద లైనింగ్,ఎర్త్ పనులు సాగుతున్నాయి. గత అనుభవాల దృష్ట్యా జూలై నెలాఖరుకు లేదంటే ఆగస్టు మొదటి వారంలో నీరు విడుదల చేస్తారని అందరూ భావించారు. ఈ మేరకు పనులు ముమ్మరంగా చేపట్టారు. గురువారం ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో ఎడమ కాలువ పరిధిలో ఏ మేజర్ కాల్వకు మరమ్మతులు జరుగుతున్న వెంటనే మరమ్మతులు పనులు నిలిపివేయాలి ఆదేశాలు జారీచేశారు. ఏ పనులు జరగని, మేజర్లకు శుక్రవారం నుంచే నీటిని విడుదల చేయనున్నారు. మిగతా వాటికి రేపటి నుంచి వదలనున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీశైలం నుంచి వచ్చే వరద ఇలాగే కొనసాగితే ఎడమ కాల్వ నీటి పరిమాణం మరికొంత పెంచనున్నారు. మేజర్లకు సైతం ఎంత అవసరం ఉంటే అంతే నీటిని ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆయా మేజర్ల పరిధిలోని డీఈ, ఏఈఈ లకు సూచనలిచ్చారు. సాగర్ ఎడమ కాల్వ కింద నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో ఐదు వేల ఎకరాల కంటే ఎక్కువ ఆయకట్టు ఉన్న మేజర్లు రాజవరం (8,952 ఎకరాలు), సూరేపల్లి (4,568), నేరేళ్ల గూడ(4,774), ముదిమాణిక్యం (25,814), వజీరాబాద్(29,408), ముల్కలకాల్వ (9,103), జాన్ పహాడ్ (32,282), సర్వారం (5,279), ముక్త్యాల (107036), కొత్తగూడెం (16,478),పాలారం (4967) చొప్పున నీటిని విడుదల చేయనున్నట్లు ఎన్నెస్పీ అధికారులు తెలిపారు

# ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కి క్యాబినేట్ ఆమోదం హర్షణీయం : ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద్ మోహన్ రెడ్డి

**చిట్యాల జూలై 12(ప్రజా జ్యోతి)**

బీసీలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కి క్యాబినేట్ ఆమోదం తెలిపిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వట్టిమర్తి గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన బీసీ రిజర్వేషన్ హామీని నిలబెట్టుకుందని అన్నారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తుందని అన్నారు.బీసీ లని గత ప్రభుత్వం కూడా ఓట్ల కోసం వాడుకుంది తప్ప చేసిందేమీ లేదన్నారు.ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గత పాలకులు మాట్లాడటం విడ్డూరమని వాస్తవాలు తెల్సుకుని మాట్లాడాలని హెచ్చరించారు. చిట్యాల మండలంలోని 11 గ్రామాలు గతంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ పరిధిలో ఉండేవని కానీ వాటిని తిరిగి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కలపాలని ఏఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలోనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ఎమ్మెల్యే



వేముల వీరేశం, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కోరడం జరిగిందని ఇప్పుడు ఆ ప్రక్రియ పూర్తయినందుకు సంతోషంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి,మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, వీరస్వామి,కాటం సత్తయ్య యాదవ్ మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దామనూరు పృధ్వీ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మేడి శ్రీనివాస్,మాజీ సభ్యురాలు మునుగోటి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి వ్యక్తి బలవన్మరణం

**చిట్యాల జూలై 12(ప్రజా జ్యోతి)**



చిట్యాల పట్టణంలో రైల్వే స్టేషన్ వద్ద రైలు కిందపడి రూపని అఖిల్(24) ఆత్మహత్య చేసుకో వడం జరిగింది. రైల్వే పోలీస్ వివరాల ప్రకారం చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన మృతుడు గతంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం గత సంవత్సరం నుండి ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు అతను చదువుకు తగ్గా ఉద్యోగం దొరకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడతు.జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని ఉద్దేశంతో చిట్యాల రైల్వేస్టేషన్ వద్ద రైలు పట్టాల పైకి వచ్చి తిరుపతి నుండి లింగంపల్లి వైపు వెళు_న్న నారాయణద్రి ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు అని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి రామకృష్ణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు తెలిపారు.

# గ్రామ అభివృద్ధికి ఆర్థిక సహకారాన్ని అందిస్తా

## బూడిద లక్ష్మమ్మ - లక్ష్మారెడ్డిల జ్ఞాపకార్థం భవన నిర్మాణంకు శంకుస్థాపన : బూడిద దేవేందర్ రెడ్డి



**చౌటుప్పల్, జులై 11 ( ప్రజా జ్యోతి )**

మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ - లక్ష్మారెడ్డిల జ్ఞాపకార్థంగా మాల కుల సంఘం భవనాన్ని నిర్మిస్తున్నామని బూడిద లక్ష్మమ్మ - లక్ష్మారెడ్డిల కుమారుడు దేవేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం దేవలమ్మ నాగారంలో పలువురు గ్రామస్తులతో కలిసి అయన మాల కుల సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభి వృద్ధికి తన తల్లి ఆశయాలను కొనసాగించడమే లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో తన సొంత ఖర్చులతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమా లు చేపడతామని చెప్పారు. అనంతరం మాల కుల సంఘం భవనాన్ని సొంత ఖర్చులతో నిర్మిస్తున్న బూడిద దేవేందర్ రెడ్డి కి మాల కుల పెద్దలు



ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, తూర్పునూరి బాలరాజ్, కొంద విజయ కుమార్, పాక రాము, ఏచూరి నరసింహ, పందుల నరేష్, జనిగల శ్రీశైలం, పులిగిల్ల శ్రీనివాస్ చారి, పందుల శరత్, మల్కాపురం లింగస్వామి, వడ్డేపల్లి శ్రీనివాస్, పులిగిల్ల లక్ష్మణ్, అంకుర్ బాబు శంకర్,బొమ్మ రాములు, సుంకరి హరినాథ్, బిట్టి గాలయ్య, జమ్మల రాములు, సుంకరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతలకు స్వల్పంగా వరద ప్రవాహం

## ఒక యూనిట్ ద్వారా 25 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి



**చింతలపాలెం జూలై 11 (ప్రజా జ్యోతి)**

పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా స్వల్పంగా ఇన్ ఫ్లో ప్రారంభమైంది. ఎగువన ఉన్న ప్రాజెక్టులు నిండుతుండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి పులిచింతల ప్రాజెక్టులోకి ఈ సంవత్సరం కొంచెం ముందుగానే వరద నీరు వచ్చి చేరుతుంది. శుక్రవారం సాయంత్రం ఆరు గంటల వరకు వరకు ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 18.2626 టీఎంసీలుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 153.049 అడుగులకు చేరింది. ఇన్ ఫ్లో 8,655 క్యూసెక్కులు, ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జెన్ కో ద్వారా 5000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్రం పూర్తి సామర్థ్యం 120 మెగావాట్లు. కాగా ప్రస్తుతం ఒక యూనిట్ నుండి 25 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు.

# 14న చేయూత పింఛన్ దారుల మహా గర్జన విజయవంతం చేయండి

## వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ గడ్డం కాశీం

**నడిగూడెం, జులై 11, ప్రజా జ్యోతి**

ఈనెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి గడ్డం కాసిం అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూక పంగు గురవయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4016నుండి 6016 పెంచాలని అదేవిధంగా ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులకు 2016 రూపాయల నుండి 4016 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలతచౌదరి, మహాజన సోషలిస్టు పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మిట్ట గడుపుల మోషే




మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దున్న రాజు మాదిగ, నాయకులు తూము వెంకటేశ్వర్లు రావు, బీరవెల్లి వెంకటమ్మ, లంజపల్లి సైదులు, మహేష్ ,జి సైదులు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు..

# సంఘ బంధం సభ్యులు చదవడం రాయడం నేర్చుకోవాలి

## వయోజన విద్య గురించి అవగాహన సదస్సు

**చిట్యాల జూలై 11(ప్రజా జ్యోతి)**

వయసుతో సంబంధం లేకుండా సంఘాలలో ఉన్నటువంటి మహిళలు చదువు నేర్చుకోవాలని తెలంగాణ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ఏ విజయ క్రిష్ణ, కన్సల్టెంట్ ఎస్ఎం భాష అన్నారు. చిట్యాల మండలంలో శుక్రవారం నాడు ఉరుమడ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సంఘ సమావేశానికి హాజరై వయోజన విద్య గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి దూరవిద్య ద్వారా ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ పరీక్షలకు హాజరై విద్యార్హత పెంచుకోవాలని అన్నారు అదేవిధంగా గ్రామాలలోని చదువురాని 10 మంది మహిళలకు ఒక చదువుకున్న మహిళా వాలంటరీగా మ్యాచింగ్-బ్యాచింగ్ చేసి ఆన్లైన్ నమోదు చేయడం జరిగింది. రాబోయే వారం రోజుల్లో డేటా ఎంట్రి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో



డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ మమత,చిట్యాల మండల ఏపిఎం కె పద్మ,సిసి నిజాత,వీఏవోలు సత్యనారాయణ, అనురాధ,సంఘబంధం అధ్యక్షురాలు జై మమత,సంఘం సభ్యులు తదితరు పాల్గొన్నారు.

# రైతులకు జీవామృతం అవగాహన కార్యక్రమం

**మునుగోడు: జూలై, 11, (ప్రజా జ్యోతి)న్యూస్**

మునుగోడు మండల కొరటికల్ గ్రామంలో రైతు వేదిక నందు సహజ పద్ధతిలో వ్యవసాయం గురించి మండలాధికారి సరస్వతి పద్మజ, రైతులకు జీవ అమృతం సొంతంగా తయారు చేసుకునే విధానాన్ని చేయించి చూపించడం జరిగింది అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు యూరియా వాడకాన్ని తగ్గించడానికి లేదా పూర్తిగా నివారించడానికి అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఇవి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మరియు పర్యావరణాన్ని పరిరక్షించడంలో సహాయపడతాయి:

1. సేంద్రీయ ఎరువులు లేదా పశువుల ఎరువు
2. కంపోస్ట్ ఎరువు పంట వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు, ఇతర సేంద్రీయ పదార్థాలతో తయారు చేసే ఎరువు. ఇది నేలకు పోషకాలను నెమ్మదిగా అందిస్తుంది
3. వర్మీ కంపోస్ట్
4. పచ్చి రొట్ట ఎరువులు
5. జీవ ఎరువులు వంటి ఎరువులు పోషకాలను నెమ్మదిగా విడుదల చేస్తాయి, దీనివల్ల మొక్కలు వాటిని ఎక్కువ కాలం వినియోగించుకోగలుగుతాయి. క్రమబద్ధమైన పోషక యాజమాన్యం రసాయన, సేంద్రీయ, జీవ ఎరువులను కలిపి ఉపయోగించడం ఇది నేల ఆరోగ్యాన్ని



కాపాడుతుంది నానో యూరియా మరియు ఇతర ప్రత్యామ్నాయాలు రైతులకు మరింత సమర్థవంతమైన ఆర్థికంగా లాభదాయకమైన మరియు పర్యావరణహితమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించడానికి సహాయపడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పద్మజ, తేలుకుంట్ల వెంకటేష్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు

# ఇంటి నుండి కొడుకుని కోడలినీ గెంటేసిన తండ్రి

**మునుగోడు: జూలై 11,( ప్రజా జ్యోతి) న్యూస్**

కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్.. కొడుకు పై మెయింటినెన్స్ కేసు ఇల్లు ని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదు తన ఇల్లు తనకి ఇప్పించాలని కొడుకు పై ఆర్డిఓ ఆర్డర్ తెచ్చుకున్న సంఘటన నల్గొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో వెలుగు చూసింది. బాధిత కుటుంబం శుక్రవారం గ్రామపంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాధితుడు కోడి రాములు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్య తన కూతురు చండూరుకు చెందిన బుషిపాకవ కోడి అలివేలుకు 2018లో తాము ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని గిఫ్ట్ డీడ్ చేయడం జరిగిందన్నారు ఇటీవల నా తండ్రిగారైన కోడి చంద్రయ్య ఇల్లు తనదేనని ఆర్డిఓ గారికి తప్పుడు ఫిర్యాదు ఇచ్చి ఇల్లు ఖాళీ చేయాలని ఆర్డర్ తీసుకున్నాడని ఆరోపించారు 28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని తన తండ్రి తనకు తెలియకుండా చెల్లెలుకు పెళ్లికి ముందే గిఫ్ట్ డీడ్ చేయడమే కాకుండా పోలీసుల ద్వారా ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పిన వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై నల్గొండ సివిల్ కోర్టును ఆశ్రయించడంతోపాటు జిల్లా కలెక్టర్ అప్పీలు కు కూడా వెళ్ళామని వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని




అధికారులకు విజ్ఞప్తి చేశారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ

**సంస్థాన్ నారాయణపురం, జూలై 11, (ప్రజాజ్యోతి)**



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కణం నరసింహ కురుమ కృతజ్ఞతలు తెలిపారు. బీసీల రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక ఆర్డినెన్స్ను తీసుకువచ్చి ప్రభుత్వం ముందుకు రావడం హర్షనీయమన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో గల్లి నుంచి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు నిర్వహించడం వల్ల నేడు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేయబోతుందని గణం నరసింహ కురుమ అన్నారు. గతంలో ఎవరు చేయని సాహసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కోసం చేశారని నరసింహ కొనియాడారు.

# నేనావత్ గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, జులై 11,(ప్రజాజ్యోతి):**

మండలంలోని వద్ద్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంజ్య తండాకు చెందిన నేనావత్ గోవింద్ నాయక్ నిన్న మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో నేనావత్ గోవింద్ నాయక్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. వారితో పాటు టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ సర్పంచులు దొండేటి మల్లా రెడ్డి, అనంతగిరి,మాజీ ఉప సర్పంచ్ లక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పంపిణీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నాగారం జూలై 11 ప్రజా జ్యోతి.**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ లో ఈ నెల 14 న జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.శాసన సభ్యులు మందుల సామెల్ పరిపాలనలో నియోజక వర్గం సస్యశ్యామలంగా ఉందని అన్నారు.మండలం నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలి అన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా
# రామన్నపేట మండల కేంద్రంలో ర్యాలీ

రామన్నపేట జూలై 11 ప్రజా జ్యోతి

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా రామన్నపేట మండల హెడ్ కోటర్స్ నందు రాలి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా జనాభా పెరుగుదల వలన వచ్చే సమస్యలను వివరిస్తూ ఫ్యామిలీ ప్లానింగ్ కుటుంబ నియంత్రణ పైన, ఆరోగ్య సేవల పైన , లైంగిక సమానత్వం పైన, విద్య పైన అవగాహన కల్పించడం జరిగింది, కుటుంబ నియంత్రణ కేవలం వ్యక్తిగత కుటుంబం కోసమే మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సు కూడా, పర్యావరణ భవిష్యత్తు కూడా మంచిదని గుర్తు చేయడం జరిగింది. చిన్న కుటుంబం చింత లేని కుటుంబం. సరియగు వివాహ వయస్సు, శరీరం, మనస్సు మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే వివాహం కావడానికి సరిఅయిన వయసు. బిడ్డ బిడ్డ కు మధ్య ఎడమ ఉండటానికి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది, బాల్యవివాహాలు చట్టం విరుద్ధం అని నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విని కుమార్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ వీరన్న, ఎం ఎల్ హెచ్ పీ డాక్టర్ శివ, డాక్టర్ చాందిన్వి ,డాక్టర్ వెంకట్, రాణి, శాలిని. సూపర్వైజర్స్ సిహెచ్ఓ చంద్రకళ, ఎం పి హెచ్ ఈ ఓ గోపాల్, హెచ్ ఎస్ వాణిశ్రీ, ఎంపీహెచ్ఏ (ఎం) మల్లేశం, ఏఎన్ఎమ్స్ మంజుల,గౌసియా,గీత , ఆదిలక్ష్మి,రజిత,శ్యామల, సునీత, సంధ్య, ప్రశాంతి, స్వరూప, విజయ, పద్మ, ఆశలు.



## ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి
జాయింట్ కలెక్టర్ రాంబాబు



నాగారం జూలై 11 ప్రజా జ్యోతి.

ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూర్యాపేట జాయింట్ కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో బి ఎల్ ఓ ల శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియను బి ఎల్ ఓ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ రెవిన్యూ సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో బీసీలకు పెద్ద పీట: ఉట్కూరి వేమన్ రెడ్డి



మల్లేపల్లి, జూలై 11,(ప్రజాజ్యోతి)

కొండమల్లేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు దేవరకొండ శాసనసభ్యులు బాల నాయక్ గారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేమన రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలనలో గౌ. లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించినందుకు దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారికి మంత్రి మండలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి, వారితో పాటు మండల పరిధిలోని మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి
# ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దు
### కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదు






ఆదాని లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారికి రామన్నపేట మండల కేంద్రంతోపాటు కొమ్మాయిగూడెం మరియు సిరిపురం గ్రామాల మధ్య గల సర్వే నెంబర్లలో 575,619, 593, 594,592, 728,585,586,587,588, 589,590, 108,131,132,130, 135, 448,449,450,451, 452,453,447, 446,443,442, 441,444, 445, ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదని రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో అదాని లాజిస్టిక్ కంపెనీ లిమిటెడ్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని మండల కేంద్రంలో వేయి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్, ఎంపీడీవో, రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసీ, పర్యావరణ పరిరక్షణ వేదిక కోకన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ.. అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆన్లైన్లో కంపెనీ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కానీ వారు ఎలాంటి కంపెనీ పెడుతున్నారో స్పష్టంగా దరఖాస్తులో పేర్కొనలేదు. అదాని గ్రూప్ వారు గతంలో కూడా డిపిండిషియా ఇన్ఫ్రస్ట్రక్చర్ కంపెనీతో లీజ్ తీసుకున్నారు. అలా లీజు తీసుకున్న స్థలంలో అదాని గ్రూప్ వారు



అంబుజా సిమెంట్ కంపెనీ పెడతామని కాలుష్య మండలితో గత సంవత్సరం 2024 అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రామన్నపేట మండల ప్రజలు పాల్గొని అధాని గ్రూప్ వారికి అంబుజా సిమెంట్ కంపెనీ పెట్టవద్దని మా కుమ్మడిగా వ్యతిరేకించడం జరిగింది. ఇప్పుడు తిరిగి అధాని గ్రూప్ వారు లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయడం జరిగింది. కానీ ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారన్నది తెలియపరచలేదు. అదాని గ్రూప్ కంపెనీ వారు ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారో ప్రజలకు గ్రామసభ ఏర్పాటుచేసి తెలియపరచాలని డిమాండ్ చేశారు. కాలుష్యకారక కంపెనీలకు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి కాలుష్య కారక ఎలాంటి కంపెనీలకు మండలంలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లవెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎండి జమీరొద్దీన్, ఎండి అక్రమ్, పెద్ద గోని వెంకటేశం, బొడ్డు సాలయ్య, ఎండి నాసర్, కోట సుధాకర్, కూనూరు కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, దేవిడ్ శేఖర్, మోటె రమేష్, ఎండి మన్సూర్, నోముల ప్రవీణ్, మిర్జా ఇనాయత్ బేగ్, మినుముల సందీప్, అస్లం బేగ్, మోటె మహేష్, ఎండి కరీం, గురుకు శివ, అజర్, లవణం సాయి, నిజామొద్దీన్, గంగాపురం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభను విజయవంతం చేయాలి : పల్లె శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, జూలై 11 ( ప్రజా జ్యోతి )



చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో ఈ నెల 13 న జరిగే సిపిఐ మహాసభను విజయవంతం చేయాలని సీపీఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మహా సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మె ల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. చౌటుప్పల్ మండలంలో నెల కొన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు ఈ మహాసభ దోహదపడుతుందన్నారు. ఎలిమినేటి మాధవరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## పింఛన్దారులను వికలాంగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం


పోషబోయిన మల్లేశం బిఆర్ఎస్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు

రామన్నపేట జూలై 11 (ప్రజా జ్యోతి)



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి నెల డిసెంబర్ నుంచే అన్ని రకాల ఆసరా పింఛన్దారులకు 2016 నుండి 4000 వేలు పెంచుతామని దివ్యాంగులకు ఇచ్చే 4016 పింఛను 6000 పెంచుతామని ఒక కుటుంబంలో వృద్ధాప్య పించను ఒక్కరికే కాకుండా భార్యాభర్తలకు ఇద్దరికీ ఇస్తామని అలాగే వివిధ రకాల వ్యాధిగ్రస్తులు అందరికీ పింఛన్లు ఇస్తామని మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పించను పెంచింది లేదు కొత్త పెన్షన్ సాంక్షన్ ఇచ్చింది లేదు స్పోసు తప్పు భర్తలు చనిపోయిన మహిళలు నెలలకొద్దీ వితంతు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు అలాగే అన్ని రకాల పింఛన్దారులకు తక్షణమే కొత్త పింఛన్లు సాంక్షన్ చేసి పింఛన్దారులకు ఎన్నికల సమయంలో ఏ హామీలు అయితే ఇచ్చిందో అవన్నీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది

## నూతన ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన జలంధర్ రెడ్డి



వలిగొండ జూలై10(ప్రజాజ్యోతి న్యూస్)

వలిగొండ నూతన ఎంపిడిఓ గా శుక్రవారం జలంధర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా అందరి సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు.

# బీసీ వర్గాల ఆకాంక్షలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ

## -మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి

మునగాల జూలై 11 (ప్రజా జ్యోతి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మునగాల మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని ,బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ చేయడం హర్షనీయమని, 42 శాతం రిజర్వేషన్లు అమలుకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్,



కిసాన్ సెల్ అధ్యక్షులు అశోక్, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము వీరరావు, కలుకోవా గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్, మునగాల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, బ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, గంధం సైదులు, గన్నా నరసింహారావు, కాసర్ల వెంకట్, ఎండి గౌస్, గుండు నాగేశ్వరరావు, మండవ శ్రీను (గాలి మిషన్), పిట్టల శ్రీను, అక్కినపల్లి రవి, బెజవాడ గోవర్ధన్, మేడిపల్లి సతీష్ ,చింతకాయల నాగరాజు, శెట్టి గిరి, చెక్క కిషోర్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి దిశగా ఇంజనీర్లు కృషి చేయాలి

- ప్రత్యామ్నాయవిద్యుత్ ఉత్పత్తి పై పరిశోధనలు సాగించాలి
- సోలార్, పవన్ విద్యుత్ పై ద్రుష్టి సారించాలి
- ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్
- సాగర్ జల విద్యుత్ కేంద్రం పరిశీలన

నల్గొండ జూలై 11,(ప్రజాజ్యోతి ప్రతినిధి)

భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తి నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర జెన్ కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లతో కలిసి నాగార్జునసాగర్ వద్ద ఉన్న జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. జల విద్యుత్ కేంద్రంలోని యూనిట్లన్నింటిని, విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను, పవర్ హౌసును పరిశీలించారు. అనంతరం జెన్ కో పవర్ హౌస్ సమావేశ మందిరం లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో జల విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గాను అవసరమైతే పవన విద్యుత్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి పై దృష్టి సారించాలన్నారు. నాగార్జున సాగర్ జల విద్యుత్ కేంద్రం ద్వారా



నిర్దేశించిన లక్ష్యం ప్రకారం విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపట్టాలని, విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఎలాంటి నిర్వహణ లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ జల విద్యుత్ కేంద్రం సి ఈ మంగేష్ కుమార్ నాగార్జున సాగర్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వివరాలనుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,హైడల్ డైరెక్టర్, ఇతరఅధికారులు, సిబ్బంది ఉన్నారు.

# అద్భుతంగా చదువులో రానిస్తున్న మంగి రాణి

## 54 సెకండ్లలో 54 దేశాల రాజధానులు పేర్లు తడబాటు లేకుండా వెల్లడి

నాంపల్లి,జూలై,11(ప్రజాజ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదని నిరూపించింది. నాంపల్లి మండలం దామర కు చెందిన మంగిరాణి అనే విద్యార్థి 2024-2025 సంవత్సరంలో మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సమయంలో ఆసియా ఖండంలోని 47 దేశాల రాజధానుల పేర్లు 47 సెకండ్లలో తడబాటు లేకుండా చెప్పింది. ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు వర్షం కురిపించారు. 2025- 2026 విద్యా సంవత్సరంలో కేజీబీవీలో ఇంటర్ సంవత్సరంలో ప్రవేశం పొందింది. ఆఫ్రికా ఖండంలోని 54 దేశాల రాజధానుల పేర్లను 54 సెకండ్లలో




తడబడకుండా చెబుతూ అబ్బుర పరుస్తుంది. ఈ విద్యార్థినికి తల్లి మరణించింది. తండ్రి దినసరి కూలీ,తన సోదరుడు మంగి మహేష్, సామాజిక కార్యకర్త గురుజ మహేష్ ప్రోత్సాహంతో ముందుకెళ్తుంది. పేదరికానికి చదువు అడ్డుకాదని నిరూపించుకుంటూ, మట్టిలో మాణిక్యమై ముందుకెళ్తుంది. విద్యార్థి ప్రతిభను ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. తనను ఇలాగే ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతుందని పలువురు వెల్లడించారు.

## సెకండ్ లిఫ్ట్ చైర్మన్‌గా యుగంధర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



మునగాల జూలై 11 (ప్రజా జ్యోతి)
మునగాల మండల కేంద్రంలోని సెకండ్ లిఫ్ట్ కింద ఉన్న భూముల రైతులు అందరూ కలిసి సమావేశమై ఉప్పుల యుగంధర్ రెడ్డిని ఏకగ్రీవంగా లిఫ్ట్ కు చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ లిఫ్టు నిర్వహణ మరియు పూర్తిస్థాయిలో ఆయకట్టు సాగు లోకి తెచ్చేటందుకు గాను సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవినేని సీతారామయ్య , చలసాని ప్రసాద్ ,తూముల వీరస్వామి, వీరభద్రరావు ,కుందూరు అప్పారావు , శాకుమూడి అప్పారావు ,మోహన్ రావు ,వల్లోజు శ్రీను, వల్లోజు చలపతి, గడ్డం విజయ్, వల్లోజు నరసింహారావు, దేవరం లింగారెడ్డి, కాసర్ల రామాంజనేయులు, సాగర్ల శ్రీను ,రాము, శివరావు ,సాంబశివరావు , సిరికొండ నాగేశ్వరరావు, సైదులు ,గోవర్ధన్, ఆపరేటర్లు వెంకన్న విష్ణు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతిదేవి ఆలయంలో ఘనంగా శాకాంబర ఉత్సవాలు



మిర్యాలగూడరూరల్, జూలై11, (ప్రజాజ్యోతి)
మిర్యాలగూడమండలంలోని అవంతిపురం గ్రామంలో శ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్య మహాసంస్థానం,దక్షిణ మాయ శ్రీ శృంగేరి శారదాపీఠం ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ త్రిపురనేని శరత్ బాబు పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన శాకాంబరీ ఉత్సవంలో భక్తులు కూరగాయలు, పళ్ళు,పూలు సమర్పించి పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఇఓ రామచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## పదవ తరగతి టీ.సి పోయినది

గరిడేపల్లి,జూలై 11(ప్రజా జ్యోతి)
జీరాక్స్ తీయించడానికి వెళ్తుండగా పదవ తరగతి టీ.సి జారిపోయిన సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కాచవారిగూడెం గ్రామంలో జరిగింది.బాధితురాలు చెదురుపల్లి యశ్విత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి జూలై 9న పదవ తరగతి టీ.సి జీరాక్స్ తీపించడానికి మా నాన్న(సైదులు)బైక్ కవర్ లో పెట్టి కాచవారిగూడెం నుంచి గరిడేపల్లి వెళ్ళే క్రమంలో ఎక్కడో జారిపోయినవి.కాగా తాను మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ చెల్లేపల్లి పాఠశాలలో 2023-24 వ సంవత్సరంలో పదవ తరగతి చదివానని అని తెలిపింది.సర్టిఫికెట్ లు దొరికినవారు 6300836288 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

# రైతులు యూరియా విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దు

### మండల వ్యవసాయ అధికారి బి.రాజు

మునగాల జూలై 11 (ప్రజా జ్యోతి):
మునగాల మండల రైతులకు సరిపడా యూరియా మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులు మండలంలోని ఆకుపాముల, మునగాల, తాడ్వాయి, కొక్కిరేణి సహకార సంఘాలలో మరియు ప్రైవేట్ దుకాణాలలో యూరియా నిల్వలను మునగాల మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు.మొత్తం కలిపి 7097 బస్తాల యూరియా ప్రస్తుతం అందుబాటులో ఉందని బుంగరాజు తెలిపారు. ప్రస్తుతం వరి నారుమడి దశలో ఉంది కాబట్టి ప్రస్తుతానికి సరిపడా యూరియా మాత్రమే తీసుకోవాల్సిందిగా రైతులను కోరారు.రైతులు యూరియా విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులు యూరియాను అధికంగా వాడటం వల్ల భూమి దెబ్బతిని, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం జరిగి, ఆరోగ్య సమస్యలతో పాటు, ముందు ముందు పంట



దిగుబడులు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. కావున యూరియాను తక్కువ మోతాదులో పంటలకు ఉపయోగించాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సిబ్బంది, ప్రైవేట్ దుకాణాల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## పప్పు దినుసుల సాగుతో అధిక లాభాలు



హాలియా,జూలై11(ప్రజా జ్యోతి) :
పప్పు దినుసుల సాగులో రైతులు మెలకువలు పాటిస్తే అధిక లాభాలను ఆర్జించవచ్చని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.శుక్రవారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల పరిధిలోని రైతులకు జాతీయ ఆహార భద్రత పోషణ పథకం ద్వారా ఉచితంగా రైతులకు కంది విత్తనాల కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పప్పు దినుసుల పంటపై రైతులు మక్కువ చూపినట్లయితే ఎక్కువ లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు.పప్పు దినుసులు సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహిన్నిస్తుందన్న రైతులు ఆకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్ణాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,హాలియా డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు యం.సరిత,కొండ శ్రీనివాస్ రెడ్డి, గొర్ల ఈదయ్య, మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి ఆర్థిక సహాయం

### జయ సీతారామ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లెపు శ్రీనివాస్.

నడిగూడెం , జూలై 11 ,ప్రజా జ్యోతి:
నడిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు యల్లయ్య భార్య అయిన పల్లపు నరసమ్మ ఇటీవల



గుండెపోటుతో మరణించగా ఆదివారం దశదిన కార్యక్రమ నిమిత్తం శుక్రవారం జయ సీతారామ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లెపు శ్రీను బాధిత కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయంగా 50 కేజీ ల బియ్యం అందజేశారు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లపు జైపాల్, గుంజ మురళి, పల్లపు రాము, గుంజ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు స్థలం కోసం తాశీల్దార్ కి వినతి



పాలక వీడు, జూలై 11(ప్రజా జ్యోతి)
సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి నందు సర్వేనెంబర్ 445, 99 నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు స్థలము కేటాయించ వలసినదిగా ఎమ్మార్వో కి పాలకీడు మండల ఎంఆర్పిఎస్ పక్షాన వినతి పత్రం అందించడం జరిగినది. అదే సమయంలో స్థల కేటాయింపు తో పాటు,భవన నిర్మాణమునకు ప్రభుత్వం ద్వారా నిధుల సిఫారసు కు సహకరించవలసినదిగా వారిని వినతిపత్రం లో విన్నవించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ, పోతుగంటి మధు మాదిగ, పాలకీడు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల బాలయ్య మాదిగ, మాతంగి ఏసురత్నం మాదిగ, కొత్తపల్లి సుందరయ్య మాదిగ, నిమ్మాది సుందరయ్య మాదిగ, మాతంగి సోమయ్య మాదిగ, నిమ్మాది కొండలు మాదిగ గుబ్బపల్లి సైదులు మాదిగ, బరిగల విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల సమస్యను పరిష్కరించాలని అధికారికి వినతిపత్రం

భూదాన్ పోచంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి)
మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతుల ఎరువుల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కిసాన్



మోర్చా మండల అధ్యక్షుడు సురకంటి భూపాల్ రెడ్డి బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ చిక్కు కృష్ణ పల్లెకాడి బసవయ్య మేకల చొక్కా రెడ్డి గంజి బసవలింగం దామోదర్ రెడ్డి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో విద్య వైద్యానికి పెద్దపీట

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,జూలై11(ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జూనియర్ కళాశాలను సందర్శించినప్పుడు ఉపాధ్యాయులు మౌలిక వసతులు లేక కళాశాలలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో శుక్రవారం విద్యార్థులకు తన సొంత ఖర్చులతో రూ.10 లక్షలు వెచ్చించి 150 డ్యూయల్ డెస్క్ బెంచీలను తయారు చేయించి కళాశాలకు అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమంతో పాటు విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. కళాశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదవాలని సూచించారు.సాగర్ నియోజకవర్గాన్ని విద్య వైద్యంతో పాటు అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్ర గామిలో ఉంచుతానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్ణాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,డిఐఈఓ దస్రు




నాయక్,ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్,యువజన కాంగ్రెస్ నాయకులు రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,మార్కెట్ డైరెక్టర్ గొర్ల ఈదయ్య,మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,పాండు నాయక్,పేర్ల బాలు, కరెడ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిని కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తా

**తుంగతుర్తి, జూలై 11,(ప్రజా జ్యోతి):**

నేను పుట్టి పెరిగిన తుంగతుర్తి నియోజకవర్గాన్ని కనీ విని ఎరగని రీతిలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 14 న తిరుమలగిరి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ సభ ఏర్పాట్లను శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖ మంత్రి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే సామెల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుమలగిరిలో నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.పదేళ్లుగా ప్రజల సమస్యలను కళ్లారా చూసిన సీఎం రేవంత్ రెడ్డి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాని గత టీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల పాలనలో గాని ఈనాడు రేషన్ కార్డుల పంపిణీ జరగలేదని అన్నారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారి పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అన్నారు. సన్న బియ్యం ఒక సంవత్సరానికి 13 వేల కోట్ల రూపాయలను వెచ్చించి మూడు కోట్ల పది లక్షల జనాభా కి 6 కిలోల చొప్పున అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. పోయిన యాసంగి లో సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ధాన్యం కొనుగోలు రేషన్ కార్డులు పంపిణీ, వికలాంగులకు రైతులకు రైతు కూలీలకు బాగుండాలని లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మందుల సామేల్ నిరంతరం పోరాటం చేస్తున్నారని ఆయన నాయకత్వంలో ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో రానున్న రోజుల్లో అభివృద్ధి పరుస్తామని తెలిపారు.సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మనడానికి నిదర్శనం దళిత ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవి, గిరిజన బిడ్డ అయినా శంకర్ నాయక్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం



రిజర్వేషన్ చట్టం చేయాలని అదేవిధంగా మనం లోకల్ బాడీ ఎన్నికలకు పోవాలని మేము ఇచ్చిన మాట నిలబెట్టుకొని క్యాబినెట్లో తీర్మానం చేసి ఆర్డినెన్స్ పాస్ చేశామని తెలిపారు. స్వాతంత్ర ముందుగానే స్వాతంత్రం తరువాత గాని వందేళ్ళ చరిత్రలో బీసీ కులగలను చేసిన చరిత్ర లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ తీసుకువచ్చి వారి కళ నెరవేరే విధంగా ప్రజలందరికీ కడుపునిండా మంచి నాణ్యమైన తిండిని తినే విధంగా సన్న బియ్యం అందజేస్తున్న విషయం ప్రజలందరూ గమనించాలన్నారు.చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సభకు గ్రామాలు గూడాలు తండాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సుధీర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మహిళ కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ, సివిల్ సప్లై శాఖ డైరెక్టర్ ప్రసాద్, ఆర్డీవో వేణు మాధవరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు, సింగిల్విండో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, జై భీమ్ జై బాపు జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్లు, వివిధ యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదం తో ఇల్లు దగ్ధం

**విచారణ చేసి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తాం తాశీల్దార్**

**పాలక వీడు, జూలై 11(ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలం పరిధిలోని మహంకాళి గూడెంలో శుక్రవారం రోజు తెల్లవారుజామున మూడు గంటల సమయంలో అదావత్ కమల భర్త చంద్రశేఖర్ నివాస గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల, ఇంట్లో ఉన్న వస్తువులు కాలిపోయి సుమారుగా రెండు లక్షల 50 వేల వరకు నష్టం జరిగినదని పాలకవీడు మండల గిర్దావర్ విచారణ చేసి నివేదిక సమర్పించి నారు. ఇట్టి విషయంలో హదావత్ కమల భర్త చంద్రశేఖర్ కి ప్రభుత్వము నుండి ఆర్థిక నష్టపరిహారం ప్రభుత్వ నిబంధన ప్రకారం చెల్లించబడును అని మండల తాసిల్దార్ కమలాకర్ తెలిపారు.

## ఆర్థిక స్థిరత్వం నిర్ణయాధికారం మహిళల్లో అమోఘం

**మండల ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి, సిహెచ్ ఓ పోతారెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి)**



చదువుతో మహిళల్లో అవగాహన పెరిగి కుటుంబ నియంత్రణపై నిర్ణయం తీసుకున్న సామర్థ్యంతో పాటు ఆర్థిక స్థిరత్వం నిర్ణయాధికారం మహిళల్లో అమోఘం అని మండల ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి, సిహెచ్ ఓ పోతారెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి, సిహెచ్ ఓ పోతారెడ్డి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు తగిన జ్ఞానం ఆరోగ్య సేవలు లైంగిక మరియు ప్రసవహక్కులు అందుబాటులో ఉండాలి. వారి భవిష్యత్తును వారే స్వయంగా నిర్ణయించుకునే స్వేచ్ఛ ఉండాలి. ఇది వారి జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా సమాజ సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుంది. యువతను శక్తివంతంగా మార్చే విధంగా ప్రభుత్వాలతో కలిసి సమాజం పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట,జూలై 11 (ప్రజా జ్యోతి)**



బీసీల సంక్షేమం కోసం, రాజ్యాధికారం కల్పించడం కోసం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదించిన సందర్భంగా శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృధ్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండి రెహాన్, జి, ఎండి అక్రం,నాసర్, సుధాకర్,ప్రవీణ్, బొడ్డు సురేందర్ రావు, రమేష్,మహేష్, అబ్రహం కుమార్,నోముల ప్రవీణ్, అస్లాం, ఇనాయతుల్లా,ప్రసాద్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## దేశాల పార్లమెంట్‌లలో మోడీ స్పీచ్

హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీ నమిబియా నుంచి ఢిల్లీ చేరుకున్నారు. 8 రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించారు ప్రధాని. ఘనా, ట్రినిడాడ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమిబియా దేశాల్లో పర్యటించిన మోదీ.. మూడు దేశాల అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. ఈ పర్యటనలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు ఆయన. ఎక్కువ విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించిన భారత ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 17 విదేశీ పార్లమెంట్లలో మోదీ ప్రసంగించారు. తాజా పర్యటనలో నమిబియా, ట్రినిడాడ్, ఘనాలో ప్రసంగించారు ప్రధాని మోదీ. నమిబియా పార్లమెంట్ ఉమ్మడి సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్‌కు చీతాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్‌లో చీతాలు క్షేమంగా ఉన్నాయన్నారు ప్రధాని మోదీ.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాల తరఫున మొత్తం ప్రధానులందరూ కలిసి 17 దేశాల పార్లమెంట్లలో ప్రసంగిస్తే ఒక్క మోదీనే ఆ సంఖ్యను చేరుకోవడం గమనార్హం. అయితే దీనిపై భాజపా హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ నుంచి మాత్రం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర దేశాలకు వెళ్లడం తప్పిస్తే దేశంలోని సమస్యలను పట్టించుకునే తీరిక మోదీకి లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఐదు దేశాల పర్యటన సందర్భంగా ఘనా, ట్రినిడాడ్–టొబాగో, నమిబియా పార్లమెంట్లలో మోదీ ప్రసంగించడంతోపాటు పలు పురస్కారాలు అందుకున్నారు.దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ విదేశీ పార్లమెంట్లలో ఏడుసార్లు ప్రసంగించారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు, నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. మోదీ అమెరికా పార్లమెంటులో రెండుసార్లు మాట్లాడారు. విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించడం ద్వారా మోదీ నాయకత్వానికి ప్రపంచస్థాయిలో గౌరవం దక్కుతోందని భాజపా ట్వీట్ చేసింది.

## కోహెడ మండలంలో పర్యటించి వివిధ కార్యక్రమాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కోహెడ : శనిగరం గ్రామం లో మరియు తంగాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి మంచి నాణ్యత తో ఇళ్లను నిర్మిస్తున్నందుకు లబ్ధిదారులను అభినందిం చారు. ఇల్లు మంజూరై కట్టుకోవడానికి సుముఖత లేని వారి నుండి లేఖలు తీసుకొని వారికి బదులు అర్హత ఉన్న ఇతరులకు ఇందిరమ్మ ఇల్లును కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించడానికి తంగళ్ళపల్లి లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చే శంకుస్థాపన చేసిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సేకరించిన భూమిలో గల చిన్నచిన్న చెట్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, మరియు ఇతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు పాతి కబ్జా చేసిన వారికి నోటీసులు పంపించాలని రెవెన్యూ అధికారులను, సర్వే ల్యాండ్ ఆదేశించారు.త్వరలో రాష్ట్ర గవర్నర్ కోహెడ మండల కేంద్రంలో పర్యటన ఉండనున్న నేపథ్యంలో శ్రీ లక్ష్మీ గార్డెన్ ను పరిశీలించి గార్డెన్ మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవోను ఆదేశించారు మరియు గార్డెన్ పక్కన గల ఖాళీ స్థలంను పరిశీలించి అవసరమైతే హెలిప్యాడ్ వాడుకునేందుకు పిచ్చి మొక్కలను తొలగించి భూమిని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి డిఈ ని ఆదేశించారు.కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్య మరియు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్ పేషంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. చాలామంది స్టాఫ్ మెడికల్ ఆఫీసర్ పర్మిషన్ లేకుండా కేవలం లీవ్ లెటర్ మాత్రమే ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి మెడికల్ అధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే కాలం కాబట్టి వైద్య సిబ్బంది వైద్య అధికారులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అవుట్ పేషెంట్ వివరాలను, వారికి అందిస్తున్న మెడిసిన్ వివరాలను ఏరోజు కారోజు ఆన్లైన్లో చేయాలని అన్నారు. అవసరమైన పేషెంట్లకు రక్త, మూత్ర తదితర పరీక్షలు ఖచ్చితంగా చేసి రోగ నిర్ధారణ చేసి అవసరమైన మందులను అందించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో ఆస్పత్రి తో పాటు ఆసుపత్రి ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో మిక్స్ వెజిటబుల్ కర్రీ, సాంబార్, గుడ్డు కు బదులు సాంబార్ మరియు గుడ్డు మాత్రమే పెట్టడంతో మిక్స్ వెజిటబుల్ కర్రీ వండలేదని ఆగ్రహం వ్యక్తం చేసి తగు చర్య కోసం డీఈఓ కు వివరాలు పంపించాలని జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ను ఆదేశించారు.అనంతరం పదవ తరగతిని సందర్శించి విద్యార్థులకు మాట్లాడారు. తెలుగు భాష బోధన జరుగుతుండడంతో విద్యార్థులతో పద్యాలు చెప్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తిని, తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలుపుతూ అనేకమంది గొప్ప కవులు అనేక పద్యాలు రాశారని వాటిని కంఠస్థం చేసుకుని వాటి భావాలను అవగాహన చేసుకుని దేశభక్తిని పెంపొందించుకోవాలని అదేవిధంగా ఆయా కవుల గొప్పతనాన్ని, దేశభక్తిని గుర్తుతెరిగి వారి స్ఫూర్తితో దేశ సేవకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఏడి ల్యాండ్ సర్వే వినయ్ కుమార్, కోహెడ తాసిల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో కిష్టయ్య, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలి!

సిద్దిపేట : గోల్డెన్ అవర్ సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు..జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది కళాబృందం సభ్యులు ప్రతిరోజు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు.భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలిపోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. రానున్న రోజులలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ అవర్, లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరఫున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళు తుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మాటలు నిలబెట్టుకుంది

**డిసిసి ఉపాధ్యక్షుడు బాలకృష్ణ**



సంస్థాన్ నారాయణపురం, జులై 11, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ని బస్టాండులో కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సును తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఈ నిర్ణయం బడుగు బలహీన వర్గాలకు మంచి శుభ సూచక మన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి నయన్ షరీఫ్, జెక్కిడి చంద్రారెడ్డి, రాచకొండ రమేష్, పెద్దగోని విష్ణు, రేవనపల్లి గోపాల్, చిలువేరు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

## షాట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**బి జె పి మండల అధ్యక్షులు నరి నాయక్**

పాలక వీడు, జులై 11(ప్రజా జ్యోతి): మహంకాళి గూడెం గ్రామంలో ఆడవాత్ కమలి, ఆడవాత్ చంద్రశేఖర్ ఇల్లు కరెంటు సర్క్యూట్తో పూర్తిగా కాలిపోయి వారిద్దరు



ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారని, దాదాపు 5 నుంచి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని, కరెంటు సర్క్యూట్ తో దెబ్బతిన్న ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించి, ఆర్థిక సహాయం చేయాలని, ప్రభుత్వ ప్రకారం వచ్చే సంక్షేమ, గృహ నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని బి జె పి పాలకీడు మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మహంకాళి గూడెం బూత్ అధ్యక్షులు హుస్సేన్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. వారి కుటుంబాన్ని మా పార్టీ తరపున ఎంతో కొంత సహాయం చేస్తామని ఆ కుటుంబాన్ని భరోసా ఇవ్వడం జరిగింది.

## మద్యం మత్తులో బీరు సీసాతో వ్యక్తిపై దాడి

గరిడేపల్లి,జూలై 11(ప్రజా జ్యోతి): మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడి ఒక వ్యక్తి మరో వ్యక్తి పై బీరు సీసాతో దాడి చేసిన ఘటన గురువారం రాత్రి మండలం లోని పొనుగొడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పొనుగోడు గ్రామంలో గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన షేక్ ఫకీరా, శ్రీపాద సాయి చరణ్ కొంతమందితో కలిసి మద్యం సేవిస్తూ ఉండగా మద్యం మత్తులో ఇద్దరికి వివాదం తలెత్తింది. ఇదే సమయంలో పక్కనే ఉన్న ఫకీరా అన్న కొడుకు షేక్ అజీజ్ పాషా తన బాబాయిని ఎందుకు దూషిస్తున్నావని అడగగా వెంటనే సాయి చరణ్ తన చేతిలోనే బీరు బాటిల్ ను పగలగొట్టి అజీజ్ పాషా పై దాడి చేయగా అజయ్ పాషాకు చాతిపై గాయాలయ్యాయి గమనించిన స్నేహితులు అతని వెంటనే హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.